


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 07 జులై 2025 పేజీలు 05





- హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల నిర్వహణపై క్లారిటీ
- జులై నెలాఖరులోగా రిజర్వేషన్లపై స్పష్టత
- సెప్టెంబరు 30 లోగా పంచాయతీ ఎన్నికలు పూర్తికి చాన్స్
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల వేడి
- ఆశావాహులలో రిజర్వేషన్ల పై ఉత్కంఠ

2లో

గ్రామలలో నెలకొన్న సమస్యలను

# త్వరలో పరిష్కరిస్తాం

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని



ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని బాధన్ కుర్తి గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. గ్రామాలలో రోడ్డు, డ్రైనేజీల, నీటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజుర సత్యం, అబ్దుల్ మజీద్ , దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ఎన్నికలకు వేళాయే

**- త్వరలో నోటిఫికేషన్...!**
**- రిజర్వేషండ్ల పై పోటీ చేసే నేతల్లో ఉత్కంఠ**



**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

ఏ ఎన్నికలు లేక కొన్నాళ్లుగా గ్రామాలలో నిశ్శబ్దంగా ఉంది, శాసన సభ ఎన్నికల తర్వాత జగాల్సి న స్థానిక సంస్థల ఎన్నికలు జరుగలేదు, వాయిదా పడుతూ ఉన్నవిషయం తెలిసిందే, ఇప్పుడు ఎన్నికల సందడి ప్రారంభ మై నది గ్రామపంచాయతీ ఎన్నికలను సెప్టెంబరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో,ప్రభుత్వానికి కచ్చితంగా ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామాలలో మూడు నెలల ముందుగానే స్థాని క సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది మండలంలో ఏ గ్రామంలో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి.త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుండటంతో మండలం లో జడ్పీటీసీ, ఎంపీటీసీలతోపాటు సర్పంచ్‌కు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు ప్రజలతో మమేకమవుతున్నారు,ఏదో వంకతో పలకరింపులతో ముందుకు సాగుతున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటిస్తామని అధికార పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టం చేసింది తెలిసిందే, అయితే మిగతా పార్టీలు కూడా బీసీలకు టికెట్లు కేటాయించడంపై కసరత్తు చేస్తున్న ట్లు సమాచారం, మరోవైపు గత ప్రభుత్వం చేసిన పంచాయతీరా రాజ్ చట్టం-2019 ప్రకారం స్థానిక సంస్థల్లో పదేళ్ల వరకే ఒకే రిజర్వేషన్ కొనసాగించాలి. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం పాత చట్టానికి సవరణలు చేసింది. పాత విధానానికి స్వస్తి పలికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తగా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టే అవకాశం ఉంది..దినితో రిజర్వేషన్లు మారే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల నేతలు వారికి అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందనే ఆశతో ముందుకు వెళు తున్నాయారు,అధికార పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ స్థానిక సంస్థల్లో టికెట్ల కేటాయింపు ఎలా ఉంటుందనే ఉత్కంఠత ప్రజల్లో ఆయా పార్టీ నాయకుల్లో,కార్యకర్తల్లో నెలకొంది. ప్రభు త్వం ఏ క్షణమైనా రిజర్వేషన్ల ఖరారుపై ప్రకట న విడుదల చేసే అవకాశం ఉండటంతో నాయకులు అప్రమత్తం అవుతున్నారు.ఈ నేపథ్యంలో ఆశావహులు పల్లెల్లో ప్రజల ఆదరణ పొందేలా వచ్చే అవకాశాలను వారికి అనుకూలంగా మలుచు కుంటున్నారు, మండలం లోనిగ్రాపంచాయతిలలో ఇంకా.ఎంపీ టి సి అభ్యర్థులు,ఆకాగే జడ్పీ టి సి అభ్యర్థలు పోటి చే సేందుకు అన్ని పార్టీల నుంచి కాకూండ స్వతంత్రంగా పోటీ చేసే వారు రంగం సిద్ధంచేసుకుంటున్నారు.

తలమడుగు సవారిని

# ఎత్తుకున్న బోథ్ ఎమ్మెల్యే

**తలమడుగు,జులై 6,సూర్య మేజర్ న్యూస్:**

సమాజమంతా బాగుండాలి అందరూ హస్సేన్ హుస్సేన్ అన్నదమ్ములల కలిసి ఉండాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని రూయ్యాడి పిరీలు అంటే రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన విషయం తెలిసింది ఇక్కడికి వేలాది సంఖ్యలో భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి కూడా విచ్చేసి వారి మొక్కులను మొక్కుకుంటారు అందులో



భాగంగానే ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్నారు అనంతరం మండల కేంద్రంలో హస్సేన్ హుస్సేన్ ల దర్శించుకుని అక్కడి సవారిని ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను అలరించారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు రాష్ట్ర నాయకులు దత్తాత్రేయ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వెంకటేష్, కిరణ్ కుమార్, కేదారేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అభిరామ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంగాధర్, ప్రకాష్ రెడ్డి, మహేష్ సునీత రెడ్డి చంటి, రవికాంత్ యాదవ్, శ్రీకాంత్ సతీష్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడాలి

**- మేకల దాసు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.**




3లో

# పంచాయతీ సందడి

**- హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల నిర్వహణపై క్లారిటీ - జూలై నెలాఖరులోగా రిజర్వేషన్లపై స్పష్టత - సెప్టెంబరు 30 లోగా పంచాయతీ ఎన్నికలు పూర్తికి చాన్స్ - గ్రామాల్లో మొదలైన ఎన్నికల వేడి**



**లక్షెట్టిపేట, జూలై 06, సూర్య మేజర్ న్యూస్,**

ప్రత్యేక కథనం:

గ్రామాల్లో 'స్థానిక' సందడి షురూ అయింది. 80 రోజుల్లోగా గ్రామ పంచాయతీల ఎన్నికలు పూర్తి చేయాలన్న హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. స్థానిక సంస్థల ఎన్ని కల్లో బరిలో ఉండాలని భావిస్తున్న ఆశావహులతో పాటు ప్రజలు సైతం ఎన్నికలపై ఆసక్తిగా ఉన్నారు. హైకోర్టు అదేశాల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఆశావహులు, ప్రజలకు ఓ స్పష్టత ఏర్పడింది. జూలై 30 లోగా బీసీ రిజర్వేషన్ల ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో. గ్రామాలు, వార్డుల వారీగా రిజర్వేషన్ల ప్రకటన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఈలోగా ఎన్ని కల నిర్వహణకు సంబందించిన కసరత్తు ప్రక్రియను పూర్తి చేసేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వనుంది.

## హైకోర్టు ఆదేశాలతో కదలిక

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల కాలపరిమితి 2024 జనవరి 31 తో ముగిసింది. పంచాయతీల పదవీకాలం ముగిసే నాటికే ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘంపై ఉంటుంది కానీ, పదవీ కాలం ముగిసి 17 నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎన్నిక లను నిర్వహించలేదు. దీంతో మంచిర్యాల జిల్లాకు చెందిన కొందరు తాజా మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించడంతో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 30 రోజుల్లోగా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించగా, ఆ తర్వాత 60 రోజుల్లో ఎన్నికలను నిర్వహించి ఫలితాలను విడుదల చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో సెప్టెంబరు 30 లోగా ఎన్నికలు ముగిసే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికలు. పూర్తయిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.

## గతంలోనే కసరత్తు పూర్తి

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గతంలోనే కసరత్తు దాదాపుగా పూర్తయింది. ఎన్నికల నిర్వహణను ఏ క్షణమైనా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్న ప్రభుత్వ సూచనలతో జిల్లా అధికార యంత్రాంగం ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఓటరు జాబితాను సిద్ధం చేసింది. దీనితో పాటు. వార్డులు, గ్రామాల వారీగా ఓటరు జాబితాలను తయారు చేసింది. పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా జాబితాను సిద్ధం చేశారు. ఒక కుటుంబమంతా ఒకే వార్డులు, ఒకే గ్రామాల్లో ఉండే విధంగా చూసుకున్నారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు నాలుగు నెలలు గడుస్తుండడంతో ఓటరు జాబితాను మళ్లీ తయారు చేయాల్సి ఉంటుంది. కటాఫ్ తేదీని పెట్టి కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త ఓటరు చేరితే వార్డుల వాడిగా జాబితాను మళ్లీ తయారు చేయాల్సి ఉంటుంది.

| క్రమ సంఖ్య | మండలం పేరు | గ్రామం పేరు | వార్డుల సంఖ్య |
|---|---|---|---|
| 1. | లక్షెట్టిపేట | అంకత్ పల్లి | 8 |
| 2. | లక్షెట్టిపేట | బలరావుపేట | 8 |
| 3. | లక్షెట్టిపేట | చందారం | 10 |
| 4. | లక్షెట్టిపేట | దౌడేపల్లి | 10 |
| 5. | లక్షెట్టిపేట | ఎల్లారం | 8 |
| 6. | లక్షెట్టి ఎట | గుల్లకోట | 10 |
| 7. | లక్షెట్టిపేట | హనుమంతపల్లి | 8 |
| 8. | లక్షెట్టిపేట | జెండా వెంకటాపూర్ | 10 |
| 9. | లక్షెట్టిపేట | కొత్త కొమ్ముగూడెం | 8 |
| 10. | లక్షెట్టిపేట | కొత్తూరు | 8 |
| 11. | లక్షెట్టిపేట | లక్ష్మీపూర్ | 10 |
| 12. | లక్షెట్టిపేట | మిట్టపల్లి | 8 |
| 13. | లక్షెట్టిపేట | పాత కొమ్ముగూడెం | 8 |
| 14. | లక్షెట్టిపేట | పోతపల్లి | 8 |
| 15. | లక్షెట్టిపేట | రంగంపేట | 8 |
| 16. | లక్షెట్టిపేట | సూరారం | 8 |
| 17. | లక్షెట్టిపేట | తిమ్మాపూర్ | 10 |
| 18. | లక్షెట్టిపేట | వెంకట్రావుపేట | 12 |

## మూడు విడతలుగా ఎన్నికలు

ఎన్నికల నోటిపికేషన్ వస్తే మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల సిబ్బంది కొరతతో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదు. దీంతో ప్రతీసారి మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తుంటారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలు, బిబి? వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్ల ప్రాతిపదికన పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ అధికారులను కేటాయించనున్నారు. 200 ఓట్ల లోపు ఉన్న పోలింగ్ కేంద్రాలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి, 200-400 ఓట్లు ఉన్న కేంద్రాలకు ఒక ప్రిసైడింగ్ అధికారి ఇద్దరు పోలింగ్ అధికారులు, 650 పైన ఓట్లు ఉన్న కేంద్రాలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ ఆది కారులు విధులు నిర్వర్తించనున్నారు. 650 ఓట్లు పైన ఉన్న గ్రామాల్లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం గతంలో సూచించింది.

## గ్రామాల్లో మొదలైన హంగామా

హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో స్థానిక సమరం సందడి ప్రారంభమైంది. బరిలో నిలిచే ఆశావహులు హంగామా మొదలుపెట్టారు. నిన్నా మొన్నటి వరకు ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేక పోవడంతో వారంతా సైలెంట్ కాగా, మళ్లీ యాక్షన్ మోడ్లోకి వచ్చారు. గ్రామాల్లో యువతను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తమకు అనుకూలంగా ఇప్పటి నుంచే మౌత్ టాక్ ప్రజల్లోకి వెళ్లేలా అనుచరులను సమాయత్తం చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణపై స్పష్టత రావడంతో జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలు సైతం సిద్ధమవుతున్నాయి. గ్రామాలు, వార్డుల వారీగా అర్హులు, సమర్థులు ఎవరన్న దానిపై అంచనాకు వస్తున్నారు. గత రిజర్వేషన్లతో పాటు ప్రస్తుతం రిజర్వేషన్లు మారితే ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వవచ్చన్న దానిపై మండలాల వారీగా ద్వితీయ శ్రేణినాయకులు చర్చించుకుంటున్నారు.

---

### ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్‌గా
# శ్రీధర చారి బాధ్యతల స్వీకరణ

**జన్నారం, జూలై 06, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అడవి డివిజన్ ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్గా శ్రీధరాచారి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర చారి కి రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ గా నియమించిన విషయం విదితమే. ఇంతకాలం పాటు ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ గా మంచిర్యాల జిల్లా టాస్క్ ఫోర్స్ రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ విధులు నిర్వహించారు. 8 నెలల 20 రోజుల పాటు





ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ ఇంధన్ పల్లి రేంజ్ ను గడగడలాడించి కలప స్మగ్లింగ్ నివారణతో పాటు గోదావరి, వాగులలో నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా తగిన చర్యలు చేపట్టి, ఉన్నత అధికారుల మెప్పు పొందారు. ఎఫ్ ఆర్ వో కారం శ్రీనివాస్ పేరు వింటేనే ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలో గల గ్రామాలలో అక్రమ రవాణా చేసే వారి గుండెల్లో గుబులు పుట్టేది. రాత్రి పగలు అనే తేడా లేకుండా కారం శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఇసుక ట్రాక్టర్లతో పాటు అక్రమ కలపను పట్టుకొని లక్షలాది రూపాయల జరిమానాలను విధించి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చారు. ఆయన ఇంధన్ పల్లి ఇన్చార్జి బాధ్యతల నుంచి వెళ్ళిపోతున్నాడనే సమాచారం అందుకున్న ఇసుకాసురులు రెండు రోజుల నుంచి సిమెంట్ బ్రిక్స్ లో ఇసుక కుప్పలు తెప్పలుగా పోసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా కొందరు స్మగ్లర్లు విందులు కూడా చేసుకున్నట్లు సమాచారం. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎఫ్ఆర్ఓ శ్రీధర చారి ఏ రకంగా వ్యవహరిస్తారో వేచి చూడాల్సిందే.

---

# భక్తిశ్రద్ధల మధ్య పీర్ల పండుగ

**తిర్యాణి,జులై06,సూర్య మేజర్ న్యూస్ :**



పెద్ద పులుల ఆట, జానపదుల పాటతో హోరెత్తిస్తున్న పల్లె జనం చిన్న పెద్ద పీరీల వెంటే తిర్యాణి మండలంలో మొహరం ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని భక్తులు పీరీలకు మలిద, మటీకీల మొక్కలు చెల్లించుకున్నారు. ఆశన్న ఉషన్న వారన్నదమ్ములు ఆశన్న ఉషన్నా లాల్ అంటూ అలహో చుట్టూ ఎగురుతూ చిన్న పెద్ద ఆనందంగా గడిపారు. పీరులతోపాటు అటు పులి వేషాలతో భక్తులు ప్రజల్ని అల్లరించారు దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది భక్తులు పీరీలకు ముడుపులు చెల్లించుకున్నారు.

### కుల,మతాలకు అతీతంగా

కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా హిందువులు కూడా ఈ పండుగను చేసుకుంటారు. చాలా భక్తి, శ్రద్దలతో ఈ పది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. పెద్ద పులుల వేషాలు వేసి అషురా రోజు పీరీల ముందు నడుస్తుంటారు. మరికొన్ని చోట్ల అయితే పది రోజుల పాటు పెద్ద వులుల వేషాలు వేస్తూ ఊరంతా తిరుగుతుంటారు. ముస్లింలతో పాటు హిందువులు కూడా జరుపుకునే ఈ పండుగ అంటే అందరికీ ఇష్టమే. తిర్యాణి మండలంలోని తిర్యాణి, సుంగపూర్, ఉల్లి పిట్ట, రోంపల్లి గ్రామాలలోని ప్రజలు ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు.



---

### ఘనంగా శ్రీరాంపూర్ లో ఏకలవ్య
# జయంతి ఉత్సవాలు

**శ్రీరాంపూర్ జూలై 06 సూర్యా మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ లక్ష్మీ గార్డెన్‌లో ఆదివారం తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఉంద్రాళ్ళ అశోక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉంద్రాళ్ళ రవి ఆధ్వర్యములో ఏకలవ్య జయంతి ఉత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య విచ్చేసి ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి సీట్లు, పండ్లు పంపిణి చేసి ఘనంగా ఏకలవ్య జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య మాట్లాడుతూ.. ఈనెల 1వ తేది నుండి 6వ తేది వరకు ఏకలవ్య జయంతి ఉత్సవాలు జరపాలని తెలంగాణ ప్రజా ఎరుకల సమితి నిర్ణయం తీసుకోవడం జరిగింది అందులో భాగంగా ఈరోజు మంచిర్యాల లో ఏకలవ్య జయంతి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషకరమని వారు తెలియజేశారు. తెలంగాణ యావత్ తెలంగాణ ఎరుకల జాతి కులస్తులు అందరూ తొలి ఏకాదశి రోజున ఏకలవ్య జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని వారు తెలియజేశారు. ప్రపంచంలోని అత్యంత విలువ గల గురు శిశుల బంధాన్ని ఆనాటి కాలంలో తెలియపర్చిన వ్యక్తి ఏకలవ్యుడని వారు తెలియపరిచారు. తెలంగాణలో నివసిస్తున్న 6 లక్షల ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వమే అధికారకంగా జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వమే స్థలం కేటయించి ఎకలవ్య విగ్రహాలు కట్టించి ఇవ్వాలని వారు తెలియపరిచారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి నాయకులు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమములో జిల్లా కమిటీ కార్యదర్శులు నాయకులు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జగనాధుల మహేష్, చెన్నూర్ అధ్యక్షులు దుగ్యల రవి కుమార్, దుగ్యాల సుభాష్, జగనాధుల మల్లేష్, జగంధుల మహేష్, ఉండాడి శివ, దుగ్యల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### నాలుగు లేబర్ కోడ్‌ల

# రద్దుకై పోరాడాలి

**- మేకల దాసు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.**



**బెల్లంపల్లి, జులై 06, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ప్రజా సంఘాల సమావేశంలో జులై 9న జరుగు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ జాతీయ సమ్మె17 అత్యవసర డిమాండ్లను లేవనెత్తింది. వీటితోపాటు ఆయా రంగాలలోని యూనియన్లకు తమ నిర్ధష్టి డిమాండ్లను జోడించే అవకాశం కల్పించింది. మొదట ముఖ్యమైన డిమాండ్స్ కార్మిక కోడ్ లను రద్దు చేయడం 2014 నుండి మోడీ ప్రభుత్వం నిరంతరం ప్రయాణిస్తూన్న విషయం దేశంలో ఉన్న కార్మిక చట్టాలను పూర్తిగా సవరించింది వాటిని కేవలం నాలుగుకు తగ్గించడం 29 కేంద్ర చట్టాలను వందలాది రాష్ట్ర చట్టాలు ఉన్న ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నలుగు నాలుగుకు తగ్గించడం కార్మిక చట్టాన్ని అంతిమంగా కార్మికులను రక్షించడానికి రూపొందించబడ్డాయి దీనిని తీసుకోకుండా ఉన్న కట్టాలను పూర్తిగా రద్దు చేయడం ద్వారా పని ప్రదేశంలో కార్మికుల రక్షణ, గేవ వేతన పరిస్థితులను పరంగా ప్రస్తుత పరిస్థితులు మోడీ సర్కారు దెబ్బతీయ బోతున్నది. నేడే మన దేశంలో కార్మికులను భావిస్తున్న హక్కులు కార్మిక చట్టాలపై ఉన్నాయి. ఆ చట్టాల సారాంశం కార్మికుల రక్షణ. ఈ చట్టాలు వారిని ఒకచోట చేర్చి ముందుకు నడిపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది అత్యంత ముఖ్యమైన విషయం వారి సమిష్టిగా భేరసారాలు చేయడానికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తారు. అయితే కార్మిక యూనియన్ సంస్థలను సమిష్టి బేరాసరాలను బలహీన పరచేయాలని చూస్తుంది మోడీ ప్రభుత్వం దీనిని దింపి కొట్టడం కార్మికుల ముందున్న కర్తవ్యం. సమ్మె డిమాండ్స్ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి,కనీస వేతనం నెలకు రూపాయలు 26వేలు చెల్లించాలి, కాంట్రాక్ట్ కార్మికులను. స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి, ఉపాధిని అవుట్ సోర్సింగ్ చేయడం, పరిమిత కాలా ఉపాధిని తీసుకు రావడం ఆమోద యోగ్యం కాదు, అన్ని రకరకాల కాంట్రాక్ట్ కార్మికులను సమాన పనికి సమాన వేతనం కల్పించాలి,ఇ.పి. ఎఫ్ పెన్షన్ కనీసం రూపాయలు 10వేలు చెల్లించాలి, వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి,గిగ్ వర్కర్స్ మత్స్య కారులు గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీం వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటర్ కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రత కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి, ఎన్. పి. ఎస్. యు. పి.ఎస్. నీ రద్దు చేసి పాత కట్టబద్ధమైన పెన్షన్లు పునరుద్ధరించాలి, పిఎఫ్. బోనస్ పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి.గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి,దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్‌ను నమోదు చేసుకోవాలి.సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్ ఒ. కన్వెన్షన్‌లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి, ద్రవ్యోల్బనాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు మందులు. వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి. వంట గ్యాస్, పెట్రోలియం, ఉత్పత్తులపై కేంద్ర ఎక్స్ఛేంజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సర్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలి.ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి.బొగ్గు ఇతర గనుల నుండి ఇచ్చేలా లాభాలు 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం. ముఖ్యంగా రైతులు. గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి. ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామి నాథన్ సిఫార్సు ప్రకారం (సి2ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి విత్తనాలు. ఎరువులు. విద్యుత్తు పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల భీమను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలను ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి. విద్యుత్ సవరణ చట్టం 2002ని రద్దు చేయాలి ,ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూపాయలు 600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ తాగునీరు. పరిశాధ్యం. గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్య విధానాన్ని ఉపసంహరించుకోవాలి, అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్.ఎ) కఠినంగా అమలు చేయాలి జీవ వైవిద్య చట్టం. 2023- అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపయోగించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి ప్రభుత్వానికి అధికారులను కట్టబెట్టి సవరణ లన్నింటిని తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి. భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఐఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఇస్రా పోర్టల్‌లోని నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య భీమా ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పని వారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రత కల్పించేలా చట్టం రూపొందించాలి,బిలియానిర్లపై పన్ను ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బును సేకరించాలి,భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బతీసే దేశ సమాఖ్య వ్యవస్థను బలహీన పరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలి. భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన సమ్మెలో ఇది అతి పెద్ద సమ్మె ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలి. మోడీ ప్రభుత్వానికి బలమైన హెచ్చరిక కావాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కొండు బానేష్ ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి, భయ్యా మొగిలి ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు, సాలి గామ సంతోష్ మండల కార్యదర్శి, నరాల ప్రహ్లాద్ మండల సహాయ కార్యదర్శి, మలిశెట్టి సత్యనారాయణ మండల సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

### నూతన దేవాలయంలో అమ్మవారి విగ్రహ పున ప్రతిష్టాపన పనులను వేగవంతం చేయాలి

**సారంగాపూర్, జూలై 7, సూర్య మేజర్ న్యూస్:** నూతనంగా నిర్మించిన అడెల్లి మహాపోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహా పున ప్రతిష్టాపన పనులను ప్రారంభించి తొందర్లోనే పూర్తి చేయాలని మండలంలోని కౌట్ల (బి) గ్రామానికి చెందిన అమ్మవారి భక్తులు ఆలయ అధికారులకు,ఆలయ చైర్మన్ సింగం బోజా గౌడ్,లకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయి నెలలు గడుస్తున్న అమ్మవారి పున ప్రతిష్టాపన పనులను మాత్రం ఇంకా ప్రారంభించడం లేదని, గంగనీల జాతరకు సమయం లేనందున,పున ప్రతిష్టాపన పనులను త్వరితగతిన ప్రారంభించి జాతరకు ముందే పూర్తి చేయాలని వారు కోరారు.విగ్రహ పున ప్రతిష్టాపన క్రతువు తొలి ఘట్టం నుండి కార్యక్రమాల ముగింపు వరకు 50 నుండి 60 రోజుల వరకు సమయం అవసరం ఉంటుందని,సెప్టెంబర్ నెలలో నిర్వహించే గంగ నీళ్ల జాతర లోపు అమ్మవారి విగ్రహ పున ప్రతిష్టాపన జరగాలంటే,ఇప్పటి నుండే విగ్రహ పున ప్రతిష్టాపన పనులను ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అరాజారెడ్డి,ఇప్ప గంగారెడ్డి,ఆర్మూర్ సాయిబాబా,స్వాగత్ రెడ్డి,నితీష్ రెడ్డి,భూమారెడ్డి,పోత రెడ్డి, రాజారెడ్డి,రాజేశ్వర్,నవీన్ కుమార్,రాజు,భోజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పశువులు ఇట్లా ప్రయాణం ఎట్లా?

### - పట్టించుకునే నాధుడే లేడు?

**కాగజ్నగర్, జూలై 6, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం రోజు ఈఎస్ఐ మూలమలుపు వద్ద రోడ్లపైనే పశువులు పడుకుని సేద తీర్చుకుంటూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి? అక్రమంగా గోవులను రవాణా చేస్తూ పట్టుబడ్డ ఎన్నో మూగజీవాలను స్థానిక హిందూ నాయకులు పట్టుకొని గోశాలలకు తరలిస్తున్నారు కానీ ఆ గోశాలలో వాటికి సరియైన తిండి సౌకర్యాలు లేక వీధిన పడుతున్నాయి వాటిని కొందరు అక్రమార్కులు దొంగచాటుగా ఎవరికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారని వదంతులు వినిపిస్తున్నాయి,? కాగజ్ నగర్ పట్టానానికి వచ్చే పల్లెటూరు ప్రజలు మరియు పట్టణ ప్రజలు తాము కొనుక్కున్న అరటిపండ్లు ,మామిడి పండ్లు మిగిలిన ఇతర తినుబండారాలు వాటి తొక్కలు రోడ్ల పక్కకు పడవేస్తున్నారు, పట్టణంలో సంచరించే మూగజీవాలు వాటి కడుపు తిప్పలకై ఆ తిండికై రోడ్ల వెంట తిరుగుతూ వాళ్లు ప్లాస్టిక్ కవర్లలో కట్టి,చుట్టి పడేసిన వ్యర్థ తినుబండారాలను తినుకుంటూ రోడ్ల పైననే పడుకుంటూ సహజీవనం సాగిస్తున్నాయి. ఈ విషయంపై ఎన్నోసార్లు వార్తా కథనాలు వచ్చినా కూడా స్పందించని సంబంధిత అధికారులు, నాయకులు ఇప్పటికైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారము కనుగొనాలని స్థానిక పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# జులై 9న దేశవ్యాప్త సమ్మెతో కార్మిక వర్గం శక్తిని చాటుదాం

**- పని గంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి**

**- మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి**

**రామకృష్ణాపూర్, జులై 06, సూర్య మేజర్ న్యూస్**

జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ నుండి మందమర్రి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులుఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ.ఐలయ్యల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని ఎ ఐ సి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి.రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు చెంపపెట్టులా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను సవరించాలని కాంట్రాక్టు



కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయవద్దని పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఐదమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, రైతులకు కనీసం మద్దతును ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలోనూ విజయవంతం చేయాలని అన్నారు. బొగ్గు గనులు లేకపోతే మీదే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు కూడా ఈ సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు. మరోవైపు పని వ్యతిరేకిస్తుంటే బిజెపి ప్రభుత్వం బాటలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేమేం తక్కువ కాదన్నట్లు 10 గంటలకు వరకు పని చేయి పని చేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని పని గంటల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు.మరోవైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వానికి వంతపాటే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని కార్మికుల సైతం అర్థం చేసుకోవాలన్నారు మహిళలను భూగర్భంలో మూడు షిఫ్టుల్లో పని చేయించే విధంగా ఉద్యోగ భద్రత లేని ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ఉద్యోగాలను సృష్టించబోతున్న మోడీ ప్రభుత్వంతోపాటు పని గంటల పెంపును తీసుకు వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా ఈ సమ్మె నిర్వహించాలని వారు కార్మికులను కోరారు. మందమరి బస్టాండ్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సంఘం బైక్ ర్యాలీని చేరుకొని అందరూ కలిసి బస్టాండ్ బ్రిడ్జి వద్ద పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక.వెంకటేష్, నాగవల్లి.శ్రీధర్,నామాని.సురేష్ పసునూటి.శ్రీకాంత్, లింగాల.రమేష్, కవ్వ.చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్.అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

# అబ్దుల్లా జన్మదినం

## పండగను తలపించనోయ్

**తలమడుగు ,జులై 6,సూర్య మేజర్ న్యూస్**

నవ యువ కాలానికి యువకుడిలా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అప్పటినుంచి తన రాజకీయ భవిష్యత్తును మండల జిల్లా స్థాయికి తనకంటూ పేరు ప్రతిష్టలు తెచ్చుకొని ఓ ప్రజా ప్రతినిధిగా ఓ గ్రామానికి తన కన్నతల్లిని సర్పంచ్ గా చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసి నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకుడిలా తనకంటూ నియోజకవర్గంలో ఓ మార్కును క్రియేట్ చేశారు. ఆయన ఎవరో కాదు బిఆర్ఎస్వి జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ అబ్దుల్లా జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా ఆయన ఫ్లెక్సీలతో మారుమోగింది. ఉవ్వెత్తున ఈదురు గాలిలు లేస్తున్న వడగర్ల వర్షం పడుతున్న అబ్దుల్లాకు శుభాకాంక్షలు తెలపడానికి ఆయన స్నేహితులు శ్రేయోభిలాషులు అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు వల్ల విషెస్‌లు తెలపడం జరిగింది. ఎవరి వారు కేకులు తెచ్చి కేకులు కట్ చేసి గిఫ్టులను అందజేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా మాజీ మంత్రి జోగు రామన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లు సైతం కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి జిల్లా స్థాయిలో ఓ యువ నాయకుడిలా పేరు పొంది అందరి మదిలో నిలిచిపోయి గొప్ప లీడర్‌గా ఎదుగుతున్నావ్ మునుముందు మరి ఎంతో గొప్ప ఉన్నత శిఖరానికి అధిరోహించాలని మాజీ మంత్రి బోథ్ ఎమ్మెల్యే లు ఆశీర్వదించడం జరిగింది.యువకులు సైతం అబ్దుల్లా అన్న మాకు ఎలాంటి కష్టం వచ్చిన ముందుండి కష్టాన్ని తిరుస్తాడని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహాకారంతో నీటి కష్టాలు, సిసి రోడ్స్, హైమస్ట్ లైట్స్,పోచమ్మ ఆలయానికి నిధులు తేవడం దేవాపూర్ గ్రామంలో అనేకమైన సేవా కార్యక్రమాలు చేశారని చేశారని వాళ్ళ మాటల్లో చెప్పడం జరిగింది.రాత్రి 12 గంటల వరకు కేకులు టపాసులు కాలుస్తూ ఘనంగా ఆయన సేవలను మరోసారి గుర్తు చేసుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఊరేతున అబ్దుల్లా నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ గణనీయంగా వేడుకలను జరుపుకున్నారు.






# అబద్ధంలో ఉన్న భయం కంటే

# నిజంలో ఉండే ధైర్యం గొప్పది

**జన్నారం, జూలై 06, సూర్య మేజర్ న్యూస్ :**

అబద్ధంలో ఉన్న భయం కంటే నిజంలో ఉండే ధైర్యం గొప్పదని, తప్పుడు మార్గంలో ఉండే ఆనందం కంటే నిజాయితీతో ఉండే గర్వం గొప్పదని ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. ఆదివారం ఆమె సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర, మంచి సూత్రాలను వివరించారు. ప్రతి ఒక్కరూ నిజాయితీతో ఉన్నప్పుడే సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నోరు విప్పే వరకు మాట పైన పెత్తనం మనదేనని, నోరు జారితే ఆ మాటే మన పైన పెత్తనం చేస్తుందని అన్నారు. జీవితంలో ఇతరులను బాధపెట్టి తను సుఖపడాలనుకునే వారు భవిష్యత్తులో తప్పకుండా బాధలను అనుభవిస్తారని దీన్ని ఎవరు తప్పించుకోలేరన్నారు. అలాగే మూరు?లతో ఎప్పుడు కలహానికి దిగవద్దని, పిచ్చికుక్కకు ఎదురు వెళ్లి దానితో కరిపించుకోవడం కన్నా పక్కకు తప్పుకోవడం ఎంతో మంచిదని అన్నారు. ప్రతి ఆట పాటలలో గెలుపు ఓటములు సహజమని, గెలవాలని ఎంత ప్రయత్నిస్తామో ఓటమి ఎదురైతే తట్టుకోవడానికి అంతే సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా నీటిని ఎక్కువగా మరిగిస్తే ఆవిరైపోతాయి, అలాగే భరిస్తున్నారు కదా అని ఎక్కువ బాధ పెడితే బంధాలు కూడా తెగిపోతాయనే విషయాన్ని గుర్తుంచుకొని కలిసి పోవడానికి ప్రయత్నించాలన్నారు. మోసే విధానం తెలిస్తే బరువు తేలిక అవుతుందని, రాసే విధానం తెలిస్తే అక్షరమే ఆయుధం అవుతుందని అన్నారు. నిలకడ లేని మనసుకు నీతి తప్పిన మనిషికి సమాజంలో విలువ ఉండదని, మనిషికి నీతి మనసుకి నిలకడ అత్యవసరమన్నారు. కలుపుకుపోయే మంచితనం నీలో ఉంటే అందరూ నీ వెంటే ఉంటారు, నీకే తెలుసుననే అహం నీకుంటే సమాజమే నిన్ను దూరం చేస్తుందని అన్నారు.

# సైబర్ నేరానికి గురైన వెంటనే

# 1930 నంబర్కు సంప్రదించాలి

## - సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ జులై 6,సూర్య మేజర్ న్యూస్**

రానున్న భవిష్యత్తు ప్రపంచంలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన ఖచ్చితంగ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఆదివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ హవర్ లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు.

# వాంకిడిలో జగ్జీవన్ రామ్ సేవలను

# కొనియాడిన కాంగ్రెస్ నాయకులు

**వాంకిడి, జూలై 6,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్ జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ మాట్లాడుతూ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం జగ్ జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన సంకల్పం, ఉద్యమం సామాజిక సమానత్వానికి మార్గం ప్రసాదించిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో వాంకిడి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మండోకర్ అనిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు, యూత్ నాయకుడు యుఘంత్, కాంగ్రెస్ నాయకులు జాడే మారుతీ, దుర్గం మిలింద్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

## - రూరల్ సీఐ కె ఫణిధర్




**ఆదిలాబాద్ జులై 6,సూర్య మేజర్ న్యూస్:**
పట్టణంలోని బృందావన్ కాలనీకి చెందిన నిందితురాలు దాసరి జ్యోతి (57), రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా వ్యవహరిస్తూ, గెడం దేవిదాస్,గెడం జ్యోత్స్న దంపతుల నుండి రూ.3,30,000/- వసూలు చేసి నకిలీ పత్రాలతో మోసగించినట్లు వెలుగులోకి వచ్చింది.మూడు సంవత్సరాల క్రితం, గెడం దేవిదాస్, గెడం జ్యోత్స్న దంపతులు దాసరి జ్యోతిని సంప్రదించి ఒక ప్లాటు కావాలని కోరారు. దాసరి జ్యోతి వారికి ఖానాపూర్ గ్రామ శివార్లలో సర్వే నంబర్ 68/100/2లో 764 నంబర్ గల (30×40) ప్లాటును చూపగా,వారు దానిని ఇష్టపడ్డారు. 20.11.2022న, ప్లాటు ధరరూ.3,30,000/-గా నిర్ణయించి అమ్మకపు ఒప్పందం చేసుకున్నారు. గెడం దేవిదాస్ రూ. 1,50,000/-ను దాసరి జ్యోతికి చెల్లించారు, మిగిలిన రూ.1,80,000/- రిజిస్ట్రేషన్ రోజున చెల్లించడానికి అంగీకరించారు.ఈ ఒప్పందం ఎలుగు ప్రేమందర్ సమక్షంలో జరిగింది. తరువాత, దాసరి జ్యోతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఒక పథకం వేసింది. ఆమె తన భాగస్వామి మరొక నిందితుడు మహమ్మద్ కలీమ్ షేక్ కలీమ్ పాషాతో కలిసి రోడ్డ నర్సింహులు, రోడ్డ రవి, రోడ్డ నాగలింగు, రోడ్డ రమేష్ పేర్లతో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని పేర్కొంటూ నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి, మహమ్మద్ కలీమ్ షేక్‌కలీమ్‌పాషాపేరుమీదరిజిస్టర్ అయినట్లు చూపింది. 12.04.2023న, ఒప్పందం ప్రకారం, దాసరి జ్యోతి గెడం దేవిదాస్ నుండి మిగిలిన రూ. 1,80,000/-ను తీసుకుని, సర్వే నంబర్ 68/100/2లోని 708 నంబర్ గల వేరొక ప్లాటును గెడం జ్యోత్స్న పేరు మీద రిజిస్టర్ చేసింది, ఇది అసలు ఒప్పందంలో లేని ప్లాటు. నిజానికి ఈ ప్లాటు అసలు లేనేలేదు, ఆమె భాగస్వామితో కలిసి సృష్టించిన నకిలీ పత్రాలు. ఆ తర్వాత దాసరి జ్యోతి రూ. 1,00,000/-ను మహమ్మద్ కలీమ్‌కు తన వాటాగా ఇచ్చింది. రిజిస్ట్రేషన్ అయిన తర్వాత, దంపతులు ఆ నంబర్‌తో ప్లాటు లేదని మరియు దాసరి జ్యోతి నకిలీ పత్రాలు సృష్టించి మోసం చేసిందని తెలుసుకున్నారు. వారు ఆమెను సంప్రదించగా, ఆమె మరో సర్వే నంబర్ 68/8లో మరో ప్లాటును తమ పేరు మీద రిజిస్టర్ చేయడానికి సమయం ఇవ్వమని కోరింది. 29.01.2025న,ఆమె ఫిర్యాదిని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్లింది, కానీ రిజిస్టర్ చేయలేదు. ఆమె గతంలో నకిలీ పత్రాలతో మోసం చేసినందున, వారు డబ్బు తిరిగి ఇవ్వమని అడగగా,ఆమె పారిపోయి డబ్బు చెల్లించకుండా మోసగించింది. నిందితులు దాసరి జ్యోతి మరియు మహమ్మద్ కలీమ్ షేక్ కలీమ్ పాషా ఒక ప్లాటుకు నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి, గెడం జ్యోత్స్న నుండి రూ. 3,30,000/- తీసుకుని మోసం చేశారు. ఈ సందర్భంగా వీరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితురాలని అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని పోలీస్ యంత్రాంగం మోసం చేసిన వారిని ఫోర్జరీ చేసిన వారిని చీటింగ్ చేసిన వారిని విడిచిపెట్టదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొర్ల వెంకటేష్

**కెరమెరి , సూర్య మేజర్ న్యూస్**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొరల వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 114 వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని గా డాక్టర్ జగ్జీవన్ రామ్ భారతదేశానికి సేవలు అందించారని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడని తెలిపారు.స్వతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. దళిత మేధావి అయిన జగ్జీవన్ రావ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం పలిత దళిత సంఘాల నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిటిసి గోగర్ల రాజయ్య, అశోక్, వెంకటి, శంకర్, కంబాల దుర్గయ్య, పోర్ల స్వామి, శ్రీకాంత్, శ్రీనివాస్త, ప్రభాకర్ దితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక మొహరం పండుగ

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్ జులై 6 మేజర్ సూర్యా న్యూస్:**

త్యాగాలకు ప్రతీక మొహరం పండుగ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో నిర్వహించిన మొహరం పండుగ వేడుకలలో ఆదివారం ఆయన పాల్గొన్నారు.అనంతరం నాయకులతో కలిసి పీర్లను దర్శించుకున్నారు.ఎమ్మెల్యేను వడ్డెర కాలనీవాసులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం లందరూ మొహరం పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు.హిందూ ముస్లింలు ఎల్లప్పుడు సహోదరులుగా కలిసి ఉండాలన్నారు. అనంతరం పిర్ల కోసం కాలనీవాసులు సవారి షెడ్డు కావాలని అడగడంతో వారి కోరిక మేరకు షెడ్డు నిర్మిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్, రమేష్ జాదవ్, రవి నాయక్, జాదవ్ సునిత, రాహుల్ ముండే,తెలంగే మాధవ్, ససానే సిద్ధార్థ్,గఫార్,జమిల్, జాఫర్ , పిరాజి,సాహేబ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి వూషూ పోటీలలో బంగారు పతకం సాధించిన నస్పూర్ క్రీడాకారిని

**నస్పూర్, జులై 6, సూర్య మేజర్ న్యూస్:**
24వ జూనియర్ జాతీయస్థాయి వూషూ పోటీలలో నస్పూర్ కు చెందిన అత్మాపురం హాసిని, టైలు విభాగంలో బంగారు పతకం




సాధించింది. ఈనెల 1వ తేదీ నుండి6వ తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి 24వ జూనియర్ జాతీయ స్థాయి వూషూ పోటీలలో బంగారు పతకం సాధించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి ల చేతుల మీదుగా అవార్డును అందుకుంది. బంగారు పతకం సాధించిన హాసిని నీ, కోచ్ శివమహేష్ ని, జిల్లా వూషూ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు వేముల సతీష్, ఆవుల రాజనర్సు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## పిడిఎస్‌యు ప్రభంజనం మీద విమర్శలు చేయడానికి శ్రీకాంత్ ఎవరు?

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షురాలు అఖిలాండేశ్వరి

**లక్షెట్టిపేట, జూలై 06, సూర్య మేజర్ న్యూస్ :**
మా సంఘ నిర్మాణ విషయంలో జోక్యం చేసుకోవడానికి శ్రీకాంత్ కు ఏ అధికారం ఉంది? అని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షురాలు అఖిలాండేశ్వరి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. మీ నిర్మాణ కమిటీ మా నిర్మాణ కమిటీ మా రాష్ట్ర కార్యవర్గం మీ రాష్ట్ర కార్యవర్గం వేరు అయినప్పుడు మా నిర్మాణంలో ఉన్న ప్రభంజనం మీద విమర్శలు చేయడం విద్యార్థి సంఘం నాయకుడు చేయాల్సిన పని కాదని ప్రభంజనం పై పి డి ఎస్ యు శ్రీకాంత్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు.శ్రీకాంత్ 2/7/20025 న పలు వాట్సప్ గ్రూపులలో ప్రభంజనం మీద అసత్య ఆరోపణలు అబద్ధపు పోస్టులు పెడుతూ వస్తున్నాడు. దానికి బదులుగా అదే రోజున నేను సమాధానం చెప్పాను అయినాప్పటికీ అప్పటినుండి ఇప్పటివరకు పలు వాట్సాప్ గ్రూపు లలో అవే మెసేజ్లు అదే ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. జిల్లా అధ్యక్షురాలు అయిన నన్ను అడగకుండా సంప్రదించకుండా ఇష్టానుసారంగా మా నిర్మాణంలోని ప్రభంజనం మీద విమర్శలు చేయడం అసలు ఇది విద్యార్థి సంఘం నాయకుడు చేసే పనేనా శ్రీకాంత్ ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.మళ్లీ 5/7/2025 ఈరోజు లక్షెటిపేటలో పోలీస్ స్టేషన్లో అబద్ధపు కంప్లైంటు ప్రభంజనం మీద ఇచ్చాడు. అలాగే మళ్లీ అదే అసత్యపు అబద్ధపు ప్రెస్ మీట్ లు పెడుతూ ప్రభంజనం మీద పనికట్టుకొని బురద జల్లుతున్నాడు. తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ శ్రీకాంత్ వస్తున్నాడు ఇది శ్రీకాంత్ దిగజారుడుతనానికి నిదర్శనం ప్రభంజనం మా నిర్మాణంలోకి వచ్చినప్పటినుండి మా నిర్మాణం బలంగా ఉంది బలహీన పడిన మీ నిర్మాణాన్ని చూసి ఓర్వలేక ప్రభంజనం మీద విమర్శలు చేస్తున్నాడు. శ్రీకాంత్ ఇప్పటికైనా ఒక విద్యార్థి సంఘం నాయకుడిగా ప్రవర్తిస్తే బాగుంటుందని సూచించారు. ప్రభంజనం మీద శ్రీకాంత్ చేసే అబద్ధపు అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని విద్యార్థులకు, మేధావులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థి, సంఘ నాయకులకు, బుద్ధి జీవులకు, ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నెరవేరిన తండావాసుల చిరకాల వాంఛ ఆనందంతో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

**సారంగాపూర్,జులై 07, సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని జాం గ్రామం నుండి మహావీర్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తవడంతో నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి తాండవాసులు నాయకులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. తమ చిరకాల వాంఛ అయిన రోడ్డు నిర్మాణం దాదాపు కోటిన్నర వ్యయంతో అతి తక్కువ రోజులలో నిర్మించినందుకు ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఏండ్లు గా తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం లేకపోవడంతో ప్రయాణానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని తమ ఇక్కట్లను తొలగించేందుకు,రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్,వీరయ్య,సాహెబ్ రావు, చెన్న రాజేశ్వర్,సాగర్ రెడ్డి,ఎల్లన్న నర్సయ్య,రాజు రెడ్డి, విలాస్,రవీందర్, నారాయణ, వెంకటేష్, భోజన్న,తిరుమల చారి, ప్రకాష్,శివకర్,రంజిత్,మచ్చేందర్ గోకుల్ సంతోష్ శేఖర్,అంబాజి,శ్రీకాంత్ తదితర నాయకులు తండావాసులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి థర్డ్ ఇన్స్టాలేషన్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక

**మంచిర్యాల టౌన్ , జులై 6, సూర్య మేజర్ న్యూస్:**
లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి థర్డ్ ఇన్స్టాలేషన్ కార్యక్రమము ఆదివారం లయన్స్ భవన్‌లో జరిగినది. లయన్ మట్టపల్లి సంపత్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో లయన్ క్లబ్ అధ్యక్షులుగా లయన్ మట్టపల్లి సంపత్‌రావు, కార్యదర్శిగా చిలు వేరు శ్రీనివాస్, కోశాధికారిగా లయన్ రావి, సునీల్ కుమార్ ఎన్నికయ్యారు.ముఖ్య అతిథిగా లయన్ వాలేటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ తిరుమల రావు,డాక్టర్ బిల్లా వికాస్‌ని సన్మానించినారు. పోస్టల్ డే సందర్భం



గా పోస్ట్ మాన్ గంగన్నను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ చేర్ పర్సన్ లయన్ కొత్త సురేందర్, జోనల్ చేర్ పర్సన్ లయన్ అర్వావెల్లి బాలాజీ, పి జెడ్ సి గుర్రాల చక్రధర్, రాచకొండ సందేశ్ తేజ, రాపోలు జనార్ధన్, కుదురుపాక గంగయ్య, మట్టపల్లి సుధాకర్ రావు, డాక్టర్ సుగు ణాకర్‌రెడ్డి, పురప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక-కర్షక-రైతు-ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం

**శ్రీరాంపూర్, జూలై 06, సూర్య మేజర్ న్యూస్:**
జులై 9 న దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో సంఘటిత, అసంఘటిత, కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఆదివారం శ్రీరాంపూర్ ఏ ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎం. పోచమల్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంనికి ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్రప్రధాన కార్యదర్శి జి. అంజయ్య వైస్ ప్రెసిడెంట్ ఏం. రాయమల్లు హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రవేట్ పారం కొనసాగిస్తూ అమ్మి వేస్తూ అంబానీ, ఆదాని లాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు అడివిలో ఉన్న అపార ఖనిజ సంపాదను అప్పగించేందుకు ప్రయత్నిస్తుదని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కొడ్ లను తీసుకవస్తుందని బొగ్గు పరిశ్రమరక్షణకోసం సింగరేణిబొగ్గు గనులను కాపాడుకునేందుకు జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె పరిశ్రమల రక్షణకోసం, ఉద్యోగ భద్రతకోసం, అసంఘటిత కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, లేదా పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానవేతనాలు చెల్లించాలని, చట్టబద్ధత కల్పించాలని,



18.86నుండి కార్మిక వర్గం అనేక ఉద్యమాలు నిర్మించి తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధానానికి వ్యతిరేకంగా కార్మికులు సమ్మె చేసే విధానాన్ని కాలరాస్తు పని గంటలు పని భారం పెంచే విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సింగరేణి సంస్థను వేలంపాట పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారని వేలం పాట లేకుండా సింగరేణి సంస్థను సింగరేణికే ఇవ్వాలని కార్మికులకు సొంతింటి కల సాకారం చేయాలని కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని విజిలెన్స్ లో ఉన్న మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని మెడికల్ బోర్డులో ఎలాంటి అవినీతి లేకుండా అర్హులకు అన్ఫిట్ చేయాలని, అవినీతి మెడికల్ బోర్డు అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, 24, 25 సంవత్సరపు లాభాల వాటా 40 శాతం తెలంగాణ ప్రభుత్వం యజమాన్యం వెంటనే కార్మికులకు అమలు చేయాలని ఓసిపి లను రద్దుచేసి బొగ్గు బావులను నిర్మించాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ...జులై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులు ప్రభుత్వ రంగ పరిశ్రమ కార్మికులు, వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు ఎవరికి వారే స్వచ్ఛంతంగా అన్ని వర్గాల ప్రజలు దేశవ్యాప్తంగా మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు టి. రత్నకుమార్ జి. రాములు ఆర్. రాజకుమార్, బి. సదానందం ఎం. రామస్వామి, బి. యాకయ్య, పావురాల దుర్గయ్య, రాకేష్, శంకర్, రాజేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్మికుల ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ సమరశీల ఐక్యతను చాటుదాం

**- సంఘటితంగా దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని కార్మిక వర్గం ఐక్యతను చాటుదాం - సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**మందమర్రి, జులై 6, సూర్య మేజర్ న్యూస్**
నిర్బంధం చేయాలని చూస్తే ఐక్య పోరాట కాంక్షతో ప్రతిఘటన చేస్తే అలలను సృష్టిస్తుందని నిరూపించే విధంగా ఈ నెల 9న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెలో కార్మికుల ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ సమరశీల ఐక్యతను చాటుతూ, కేంద్ర ప్రభుత్వానికి బలమైన సంకేతం పంపేందుకు సిద్ధం కావాలని సిఐటియు అనుబంధ కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య ల ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీనీ అల్లి రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. రామకృష్ణాపూర్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ రామకృష్ణాపూర్ కార్మిక కాలనీల గుండా మందమర్రి మార్కెట్, కార్మిక కాలనీల నుండి యూనియన్ కార్యాలయం వరకు చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్, వెంకటస్వామి లు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులకు చెంప పెట్టులా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే సవరించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీ కరణను నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఆయుధమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. రైతులకు కనీసం మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణి లో విజయవంతం చేయాలని వారు కోరారు. బొగ్గు గనులు లేకపోతే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు. మరోవైపు పని గంటల పెంపును వ్యతిరేకిస్తు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతుండగా, బిజెపి ప్రభుత్వం తీర్పు బాటలోనే రాష్ట్రంలోని ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం మేమేం తక్కువ కాదన్నట్లుగా 10 గంటలకు వరకు పనిచేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సిగ్గుచేటని విమర్శించారు. పని గంటల పెంపును ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని వారు స్పష్టం చేశారు. మరో వైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు మండిపడ్డారు. మందమరి బస్టాండ్ బ్రిడ్జి వద్ద కాంట్రాక్టు కార్మికుల సంఘం బైక్ ర్యాలీ చేరుకొని జులై 9సమ్మెతో కార్మిక వర్గం శక్తిని చాటుదామని పలు నినాదాలు చేశారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, నామాని సురేష్, పసునూటి శ్రీకాంత్, లింగాల రమేష్, కవ్వ చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్ అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.